సీఐగా మహేశ్ బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు చేపట్టిన మహేశ్

చర్లపల్లి, జనవరి 28: కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా మహేశ్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చౌటుప్పల్ రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన మహేశ్ కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు.

తైక్వాండో ట్విన్స్‌కు బంగారు పతకాలు

సైదాబాద్, జనవరి 28: సైదాబాద్ కాలనీకి చెందిన కావేటి ఆయుక్త్, ఆరూష్ ట్విన్స్ సోదరులు నేషనల్ తైక్వాండో పోటీలలో సత్తా చాటారు. రెండు వేర్వేరు విభాగాల్లో ఇద్దరు సోదరులు ఒకే క్రీడలో విశేష ప్రతిభ కనబర్చి ఏకంగా బంగారు పతకాలను సాధించి క్రీడాకారులకు, అభిమానులకు స్ఫూర్తిగా నిలిచారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూర్‌లో ఈ నెల 27, 28 తేదీల్లో విఫా తైక్వాండో ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన 6వ విఫా కప్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్ షిప్-2024 కావేటి ఆయుక్త్, ఆరూష్ బంగారు పతకాలను సాధించారు. అండర్-10 బాయ్స్ యూ 55కేజీ విభాగంలో కావేటి ఆయుక్త్ బంగారు పతకం సాధించి, ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్‌ను పొందాడు. అండర్-12 బాయ్స్ యూ 60 కేజీ విభాగంలో కావేటి ఆరూష్ బంగారు పతకాన్ని సాధించి ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్‌ను పొందాడు.

ఘనంగా ఘట్‌మైసమ్మ జాతర

- వేలాదిగా తరలి వచ్చిన భక్తులు
- అమ్మవారికి బోనాలు సమర్పించిన ప్రజలు
- ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖులు
- పోలీసుల భారీ బందోబస్తు

ఘట్‌మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు, బోనమెత్తిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 28: ఘట్‌కేసర్ ప్రాంత ఆరాధ్య దైవమైన ఘట్‌మైసమ్మ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. నగరంతో పాటు, ఘటకేసర్, పోచారం మున్సిపాలిటీలు, పరిసర గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు గుట్ట వద్దనే ప్రత్యేక నైవేద్యం తయారు చేసి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. జాతరలో భాగంగా, గ్రామస్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బలిగంప, పోతరాజు రంగప్రవేశం, రంగం కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శనం కోసం తెల్లవారు జామునుంచే భక్తులు క్యూలో బారులు తీరారు. సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ఎండోమెంట్,మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తాగునీరు, క్యూలైన్ల ఏర్పాటు, దర్శనం సౌకర్యాలను ఏర్పాట్లు చేశారు. ఈఓ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ఉండి ఏర్పాట్లను సమీక్షించారు.

ప్రముఖుల ప్రత్యేక పూజలు

ఘట్‌మైసమ్మ జాతరలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్ యాదవ్, బీజేపీ నాయకులు ఈటల రాజేందర్, మురళీధర్‌రావు,పోచారం,ఘట్‌కేసర్ మున్సిపాలిటీల చైర్మన్లు పావనీజంగయ్య యాదవ్,కొండల్‌రెడ్డి, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొని పూజలు చేశారు.

బోనం, తొట్టెలను సమర్పించిన పోలీసులు

ఘట్‌మైసమ్మ జాతరలో ఘట్‌కేసర్, పోచారం పోలీస్‌స్టేషన్ల పోలీసులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనం, తొట్టెలు సమర్పించారు. ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయం వద్ద ప్రత్యేకంగా నైవేధ్యం తయారు చేసి, తొట్టెలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటేశ్వర్లు, అశోక్, రాము, శేఖర్, శ్రీకాంత్, కృష్ణయ్య, శివకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మల్లన్న సేవలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం పట్టణంలోని 14వ వార్డులోని మల్లికార్జున స్వామి ఆలయ రెండో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన పూజల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు వారిని సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మల్లికార్జునస్వామి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, తదితరులు

ఘట్‌మైసమ్మ ఆలయంలో భక్తులతో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మల్లికార్జునస్వామి బోనాలతో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి టీ. వజ్రేశ్‌యాదవ్

ఘట్‌మైసమ్మకు బోనం,తొట్టెలను సమర్పించేందుకు వస్తున్న పోలీసులు

పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి

మల్లన్న ఆలయంలో పూజల అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు

మల్కాజిగిరి, జనవరి 28: పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వినాయక్‌నగర్‌కు చెందిన మనోజ్ వైద్య చికిత్స కోసం రూ. 75 వేల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను ఎమ్మెల్యే, మనోజ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం బస్తీల్లో దవాఖానలు ఏర్పాటు చేశామన్నారు. ప్రైవేటు దవాఖానలకు వెళ్లి పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దని, అరుంధతి దవాఖానలో ఉచితంగా చికిత్సలు అందజేస్తున్నామన్నారు.

కొమురవెల్లి, కొండపోచమ్మకు ఎమ్మెల్యే పూజలు

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కొమురవెల్లి మల్లన్న, కొండపోచమ్మ ఆలయాల్లో ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, కే సుబ్బారాజు, నరేందర్‌రెడ్డి, ఎన్ఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిగూడలో స్వచ్ఛభారత్

ఎల్లారెడ్డిగూడలో రోడ్లపై అడ్డదిడ్డంగా ఉన్న రాళ్లను తొలగిస్తున్న స్థానికులు

కాప్రా, జనవరి 28: కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడలో ఆదివారం స్థానికుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై అడ్డదిడ్డంగా ఉన్న రాళ్లను, చెత్తాచెదారాన్ని, చెట్ల కొమ్మలను తొలగించారు. ఎల్లారెడ్డిగూడలో పారిశుధ్యం మెరుగు కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏ కోటేశ్వరి, జవాన్ కృష్ణ, మధుకర్‌రెడ్డి, పత్తికుమార్, భాస్కర్‌గౌడ్, మల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

పరుగుల వీరుడికి ఓయూలో సన్మానం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 28: అలుపెరగని పరుగుల వీరుడు స్వామిని ఉస్మానియా యూనివర్సిటీలో ఆదివారం సన్మానించారు. స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. బీఎస్ఎన్ఎల్‌లో జూనియర్ టెలికాం ఆఫీసర్‌గా పనిచేస్తున్న స్వామి ప్రతి రోజు 5 కిలోమీటర్లు నడుస్తూ వెయ్యి రోజులు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శారీరక శ్రమ ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఆసియా క్రీడల పతక విజేత నందిని అగసారా, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి రాజేశ్, నాయకులు పాల్గొన్నారు.

అలరించిన భక్త రామదాసు రచనల నృత్యం

ఉప్పల్ మినీ శిల్పారామంలో నృత్యం చేసిన చిన్నారులు

రామంతాపూర్, జనవరి 28 : ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం చిన్నారుల భక్త రామదాసు రచనల నృత్యరూపకల్పన ఆహూతులను అలరించింది. తారక మంత్రం, హరిహర రామ, తక్కువేమి మనకు, ఇదిగో భద్రాది,సీతారామస్వామి,రామదయచూడవే,చరణములే నమ్మితీ,తదితర కీర్తనలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో సుధామాల, చంద్రశేఖర్, నళినిరమణ, వాణీ రమణ, రేణుకాప్రభాకర్, అడపాభరణి, శ్రీలత, ఓలేటి రంగమణి, డాక్టర్ సుమిత్ర, లక్ష్మీనారాయణ, రాజకుమార్ పాల్గొన్నారు.

ఉద్యమకారుడు వీరారెడ్డికి ఘన నివాళి

శామీర్‌పేట్, జనవరి 28: తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు, మేడ్చల్ సమితి మాజీ చైర్మన్ కామెడి వీరారెడ్డి వర్ధంతిని ఆదివారం కేశవరం శ్రీ బాలాజీ వెంకటేశ్వర కళాశాలలో నిర్వహించారు.

మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు కళాశాలలో విద్య సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించగా దాత జాము రవి రూ. 50 వేలు కళాశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హారిక, సర్పంచ్ జాము రవి, ఎంపీటీసీలు హనుమంత్‌రెడ్డి, నాగరాజు, కళాశాల చైర్మన్ మధుసూధన్ రెడ్డి, పాలక వర్గం, విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపుల అభ్యున్నతికి కృషి చేయాలి

మేడ్చల్ మండల మున్నూరుకాపు సంఘం సమావేశంలో పాల్గొన్న సభ్యులు

మేడ్చల్, జనవరి 28: మేడ్చల్ మండలం, మున్సిపాలిటీల్లో ఉన్న మున్నూరుకాపు కులస్తులు కులంలో వెనుకబడిన వారి అభ్యున్నతికి కృషి చేయాలని మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు మండల ఈశ్వరయ్య పటేల్ అన్నారు. మేడ్చల్‌లో ఆదివారం కుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడి ఉన్న వారి పిల్లలకు సంఘం తరపున ఇప్పటికే నోట్ పుస్తకాలు ప్రతి ఏటా అందజేస్తున్నమన్నారు. కుల సంఘం సభ్యులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆగదని చెప్పారు. మేడ్చల్ ఎమ్మెల్యేతో మాట్లాడి కుల సంఘం భవనం కోసం స్థల కేటాయించేలా చూస్తామన్నారు. త్వరలోనే మండల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్ల తెలిపారు. సమావేశంలో నాయకులు మాజీ సర్పంచ్ సురేశ్, నాయకులు రాంగోపాల్, కన్నా, నాగరాజు, మురళీధర్, సురేశ్, వీరేశ్, అనిల్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కె.వెంకటాచారి

మల్లాపూర్, జనవరి 28: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ హెచ్‌బీకాలనీ ఫేజ్-2 రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సలహాదారులుగా కొంపల్లి చంద్రమోహన్, టి.సత్యారెడ్డి, అధ్యక్షులుగా కే.వెంకటాచారి, ఉపాధ్యక్షులుగా పీఎన్ జగదీశ్వర్, పీవీఆర్ కృష్ణ, కే.మధుబాబు, ప్రధాన కార్యదర్శిగా ఆర్‌వీ సాంబశివరావు, సంయుక్త కార్యదర్శులుగా యు. ఈశ్వర్‌రావు, పి.వెంకటేశం, ఈ.రాంచంద్రారెడ్డి, ఆర్గనైజింగ్‌సెక్రటరీలుగా బైరి రమేశ్‌బాబు, వి.ప్రమోద్‌కుమార్, డి.సురేశ్, కోశాధికారిగా టి.నరేందర్‌రెడ్డి, సభ్యులుగా ఓంకార్, అమర్, అఖిల్, రవీంద్రకుమార్, కుమారస్వామి, వాసుదేవన్, వెంకటేశ్వర్లు,లక్ష్మి, సూర్య నారాయణ మూర్తి, సంతోష్, రాజశ్రీ, ఎం.శ్రీనివాస్, జి.రాందాస్ ఎన్నికయ్యారు.

అన్ని విధాలా సహకరిస్తా : ఎమ్మెల్యే

హెచ్‌బీకాలనీ ఫేజ్ -2 నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సైనిక్‌పురిలోని క్యాంపు ఆఫీసులో కలిసి పుష్పగుచ్చలు అందజేశారు. కాలనీలో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీహాల్‌ను మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్‌గా మార్చేందుకు చర్యలు తీసుకోవాలనికోరగా ఎమ్మెల్యే తన సంపూర్ణ సహకారాన్ని అందజేస్తానని, సంబంధిత మంత్రిని కలిసి సమస్య పరిష్కరింపజేస్తానన్నారు.

కిషన్‌రెడ్డి ఓటమే లక్ష్యంగా ..

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 28: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఓటమే లక్ష్యంగా ప్రచారం నిర్వహించనున్నట్లు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ, దానిని గౌరవించకుండా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎస్సీల రిజర్వేషన్లను పెంచాలన్నారు.

హక్కులపై అవగాహన కల్పిస్తున్నాం..

కీసరలో అంబేద్కర్‌కు జ్ఞానమాలను సమర్పిస్తున్న బాలకృష్ణ

చర్లపల్లి, జనవరి 28 : రాజ్యాంగంలోని హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి తాడూరి గగన్‌కుమార్ పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో 87వ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం అంబేద్కర్ , జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రతినిధులు నర్సింహ చారి, దయానంద్, నగేశ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి: జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో మహనీయులకు నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు

కీసరలో..

కీసర : కీసరలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టారు. చీర్యాల్ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ మంచాల బాలకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు అంబేద్కర్‌కు జ్ఞానమాలను సమర్పించారు. మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మంచాల బాలకృష్ణకు అంబేద్కర్ చిత్ర పటాన్ని అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

నాచారం డివిజన్‌లో..

రామంతాపూర్ : నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రకుంట లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు అశోక్, శంకర్, క్రాంతి, కిశోర్, మహేశ్, సుమన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కృషి: కార్పొరేటర్

మాట్లాడుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్

చర్లపల్లి, జనవరి 28 : యాదవుల సంక్షేమానికి తన వంతు కృషి చేయనున్నట్లు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్‌పర్సన్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్‌లో ఎన్ఎఫ్‌సీ యాదవ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొదించిన నూతన క్యాలెండర్‌ను నాయకులు చక్రధర్‌యాదవ్, ఎంబీ కృష్ణయాదవ్‌లతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని ఎన్ఎఫ్‌సీ యాదవ్ సంక్షేమ సంఘం ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్‌సీ యాదవ్ సంక్షేమ సంఘం నాయకులు బాలమల్లేశ్, రవీంద్రయాదవ్, దామోదర్‌యాదవ్, చంద్రశేఖర్‌యాదవ్, శేఖర్‌యాదవ్, శ్రీశైలం, రాకేశ్, ప్రసాద్, బాపు, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ కోతలు

మల్కాజిగిరి, జనవరి 28: మల్కాజిగిరి సర్కిల్ ఏఎస్‌నగర్ 11కేవి విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా అనంతసరస్వతీనగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్ మెయిన్ రోడ్డు, ఆదర్శనగర్ కాలనీల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, ఎన్ఎండీసీ 11 కేవీ పరిధిలో కల్యాణ్‌నగర్, సఫిల్‌కాలనీ, బ్యాంక్ కాలనీ, ఇక్రిశాట్‌కాలనీ, తాళ్లబస్తీ, షీరిడి నగర్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

రామంతాపూర్ పరిధిలో..

రామంతాపూర్ : 11 కేవీ బ్యాంకాక్ కాలనీ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బీరప్పగడ్డ,ప్రశాంత్‌నగర్,1,2,3 బ్యాంక్‌కాలనీలో, ఘట్‌కేసర్ ఫీడర్ పరిధిలో అన్నపూర్ణా కాలనీ,బీరప్ప గడ్డ, ఓల్డ్ భరత్‌నగర్,న్యూభరత్‌నగర్,శ్రీసాయినగర్ ,కావేరినగర్, ధరమ్‌పురి కాలనీ మధ్యాహ్నం 12 నుంచి 2 గంటలవరకు, అదే విధంగా విజిటేబుల్ మార్కెట్ గాంధీనగర్,ఉప్పల్ మెయిన్ రోడ్డు,తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు, ఉప్పల్ ఐడీఏ పరిధిలోని శ్రీకృష్ణా ఫీడర్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి శ్రీకృష్ణఫార్మసిబ్యాక్ సైడ్ ఏరియాలైన్, మాడ్రన్ బేకరీ,ఎస్ఎస బయోటెక్ వోక్స్ వ్యాగన్ లైన్‌లో, అదేవిధంగా మెట్రో ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటలవరకు ఓక్సికో,అల్కాలైన్ మెటల్ లో సైతం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

భోగారం ఫీడర్ పరిధిలో..

కీసర: కీసర మండలం భోగారంలోని 11కేవీ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, వన్నీగూడ ఇండస్ట్రియల్ ఏరియాల్లో 11కేవీ రాంపల్లిదాయర పరిధిలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నామని ఏఈ మురళీ కృష్ణ తెలిపారు.

నారపల్లి పరిధిలో..

ఘట్‌కేసర్: నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సప్తగిరి కాలని,డాక్టర్స్,మన్‌సాని,వైభవ్,అరుధంతి,శేశాద్రి,పీజీఎస్ కాలనీలు, చౌదరిగూడ, వెంకటసాయి కాలనీ ఫేస్-1,2, సాయినగర్, పోచారం గ్రామం, ఇన్ఫోసెస్ కాలనీ, సద్భావన టౌన్‌షిప్, చైతన్య, శ్రీనివాస, అన్నానగర్, సూర్య,స్వాతి కన్‌క్షన్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ప్రదీప్‌కుమార్ వివరించారు. సంస్కృతి టౌన్‌షిప్ సబ్‌స్టేషన్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ పరిసరాల్లో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

ఆర్థిక సాయం

కీసర, జనవరి 28: కీసరలోని శివాజీనగర్ కాలనీలో ఆదివారం తమిళ్ ఈశ్వర్ అనే వ్యక్తి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్ ముదిరాజ్ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మృతుడి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

గౌతంనగర్ డివిజన్‌లో..

నేరెడ్‌మెట్ : గౌతంనగర్ డివిజన్ జేఎల్ఎంఎస్ నగర్‌కు చెందిన బాలు ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ స్పందించి బాలు కుటుంబసభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు.

వర్క్‌షాప్ ముగింపు

బన్సీలాల్‌పేట్, జనవరి 28 : నడుము , మోకాలి నొప్పుల నివారణకు అందిస్తున్న చికిత్సలో నూతన పద్ధతులపై అనస్థీషియా ఫిజిషియన్ల కోసం నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. గాంధీ పూర్వ విద్యార్థి, అమెరికాలో స్థిరపడిన డాక్టర్ రామ్‌పసుపులేటి సహకారంతో గాంధీ దవాఖాన అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో జరిగిన శిబిరానికి వివిధ జిల్లాల నుంచి వచ్చిన 150 మంది అనస్థీషియా ఫిజిషియన్లకు నొప్పి నివారణ చికిత్సపై అవగాహన కల్పించారు. అనంతరం గాంధీ వైద్య కళాశాల అలుమ్ని భవనంలోని సెమినార్ హాల్‌లో పలువురు అనస్థీషియా ఫిజిషియన్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

LOST OF DOCUMENT

I, Smt. G.S.Laxmi D/o. Late G.S. Murthy, W/o. J.S.R. Prasad, Age: 65 yrs, Occ: Housewife, R/o. H.No. 16-9-817/33/1, Sarojini Nagar Colony, Old Malakpet, Hyderabad, TS-500036. I lost my Original Registered Sale Deed Document bearing No. 9345/1985 while travelling from Hanuman Nagar Bus stop to Malkajgiri Bus stand when I went for Xerox copy. If anybody found please Contact:

9502411533